# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 334 | పేజీలు: 4 | వెల: 4/- | మంగళవారం • 18, జూన్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి




## హైదరాబాద్‌లో భారీ వర్షం

### ఈదురుగాలులతో భారీ వృక్షం నేలమట్టం

**హైదరాబాద్,జూన్17(నమస్తే ఉదయం):** హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. గత మూడురోజులుగా ఉకకపోత, ఎండలతో ఉన్నజనానికి ఊరటనిచ్చింది. సోమవారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఆకాశం మేఘావృత్తమే భారీ వాన కురిసింది. మధ్యాహ్నం 3 గంటల తర్వాత భారీ వర్షం కురుస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మిగతా.. 2లో

## గద్వాల కోటలో గులాబీ గూడు

# ఖాళీ అవుతుందా?

### మూసుకుపోతున్న కారు డోర్లు...

### విస్తరిస్తున్న హస్తం

### ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి కారు దిగుతున్నారని వస్తున్న కథనాలు నిజమేనా?

### నిజమైతేనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం అంటున్న రాజకీయ విశ్లేషకులు

### పార్టీలకన్నా ప్రజా శ్రేయస్సే ముఖ్యంగా సాగాలంటున్న స్థానికులు

### రాజకీయాలవర్గాల కన్నా నియోజకవర్గ అభివృద్ధే మిన్న






**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 17(నమస్తే ఉదయం):** తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలంకంగా పనిచేసిన పార్టీ, రాష్ట్రాన్ని పది ఏళ్ళు పాలించిన పార్టీ బిఆర్ఎస్ గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం ఛేజిక్కించుకోక పోవడంతో పాటు 2024 ఎంపి ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 ఎంపీ స్థానాలకు పోటీచేయగా ఒక్కసీటు కూడా గెలవక పోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా కొందరు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారని సమాచారం. ఇప్పటికే కొందరు పార్టీ వీడగా మరికొంత మంది ఎమ్మెల్యేలు, నాయకులు కూడా పార్టీ వీడేందుకు సిద్ధమవుతున్నారని తెలుస్తుంది. రాష్ట్రంలో బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్ష పదవి, వర్కింగ్ ప్రెసిడెంట్ స్థానాలలో కూడా వ్యక్తులు మారుతున్నారని సంకేతాలు వస్తుండడంతో పార్టీ అదినాయకుడే తన స్థానానికి మార్పు కోరుకుంటున్నట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండడంతో నిజమేనేమో అని కొందరు ముఖ్య నేతలు అధికారంలో వున్న పార్టీలలోకి మారుతున్నట్లు కథనాలు వస్తున్నాయి. అందులోభాగంగానే గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కూడా పార్టీ మారుతున్నట్లు వస్తున్న కథనాలతో గద్వాల కోటలో గులాబీ గూడు ఖాళీ అవుతుందని పలువురు చర్చికుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కూడా పలువురు నేతలు కారు దిగుతుండడంతో పలు నియోజక వర్గాలలో కారు డోర్లు మూతపడ్డాయ్యని, హస్తం పార్టీ విస్తరించి పోతున్నట్లు సమాచారం. గద్వాల ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వస్తున్న కథనాలు నిజమైతే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని పలువురు రాజకీయ విశ్లేశకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ పార్టీలకన్నా ప్రజా శ్రేయస్సే ముక్యంగా ముందుకు సాగాలని సూచిస్తున్నారు. రాజకీయాలలో వర్గాలు సహజమే అని వాటిని పక్కనపెట్టి నియోజవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేయాలని కోరుచున్నారు. గద్వాల ఎమ్మెల్యే పార్టీ మార్పు మంచికోసమే అని అనుకోవాలి కానీ తన స్వార్థం కోసం అనుకోరాదనీ, నియోజకవర్గం అభివృద్ధి కోసం పనిచేయాలంటే అధికార పార్టీ అవసరం మిగతా.. 2లో

## ఖైరతాబాద్ మహా గణపతి ఎత్తు 70 అడుగులు

### ఖైరతాబాద్ మహా గణపతి విగ్రహ కర్రపూజ నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే దానం నాగేందర్

**హైదరాబాద్,జూన్ 17 (నమస్తే ఉదయం):** ఖైరతాబాద్ మహా గణపతి విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.ఈ మేరకు కర్రపూజ నిర్వహించారు.ఈసారి 70 అడుగుల వినాయకుడి మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు.కర్రపూజ పూర్తయిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు."ఖైరతాబాద్‌లో పర్యావరణహిత విగ్రహం ఏర్పాటు చేస్తాం.సంప్రదాయం ప్రకారం కర్రపూజ చేసి విగ్రహం ఏర్పాటు ప్రారంభించాం.గతంలో కంటే మెరుగ్గా ఉత్సవాలు నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.ఆ మేరకు అన్ని విభాగాలను సమాయత్తం చేస్తున్నాం.రాబోయే రెండుమూడు రోజుల్లో ఉత్సవ కమిటీలతో సమావేశమై చర్చిస్తాం.వచ్చిన ప్రతి భక్తుడికి ప్రసాదం ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం" నాగేందర్ వివరించారు.





# వయనాడ్‌ను వదులుకున్న రాహుల్

### ఖర్గే నివాసంలో జరిగిన భేటీలో చర్చ

### రాయబరేలి నుంచి ఎంపిగా కొనసాగాలని నిర్ణయం

### వయనాడ్ నుంచి ప్రియాంక పోటీకి కాంగ్రెస్ గ్రీన్ సిగ్నల్

**న్యూఢిల్లీ,జూన్17(నమస్తే ఉదయం):** వయనాడ్, రాయబరేలి లోక్‌సభ స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ కీలక నిర్ణయం తీసుకున్నారు. రెండు నియోజకవర్గాల్లో ఒక సీటును వదులుకోవాల్సి రావడంతో తమ కుటుంబానికి అండగా ఉన్న రాయబరేలిని రాహుల్ ఎంచుకున్నారు. వయనాడ్ సీటును వదులుకున్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో సోమవారం సాయంత్రం జరిగిన సమావేశంలో ఈ కీల నిర్ణయం తీసుకున్నారు. వయనాడ్ నియోజకవర్గాన్ని రాహుల్ ఖాళీ చేయడంతో అక్కడ జరిగే ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా రాహుల్ సోదరి ప్రియాంక గాంధీ వాద్రా ని పోటీలోకి దింపాలని కూడా పార్టీ అగ్రనేతలు నిర్ణయం తీసుకున్నారు. దీంతో ప్రియాంక గాంధీ ఎన్నికల రాజకీయాల్లోకి అడుగుపెట్టడం ఇదే మొదటిసారి కానుంది. ఖర్గే నివాసంలో జరిగిన సమావేశంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ పాల్గొన్నారు. రాహుల్ గాంధీ 2019 ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లోని అమేథీతో పాటు కేరళలోని వయనాడ్‌లో పోటీ చేయగా, అమేథీలో ఓటమిని చవిచూశారు. అయితే, వయనాడ్ నుంచి ఘనవిజయం సాధించారు. రాయబరేలి నుంచి వరుసగా ఎన్నికవుతూ వస్తున్న సోనియాగాంధీ 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దూరమవుతున్నట్టు ప్రకటించారు.

అనంతరం ఆమె రాజ్యసభకు ఎన్నికయ్యారు. దీంతో అటు వయనాడ్‌తో పాటు ఇటు రాయబరేలి నుంచి కూడా వ్యూహాత్మకంగా రాహుల్‌ను కాంగ్రెస్ పార్టీ బరిలోకి దింపింది. అందుకు తగ్గట్టే ఈ రెండు నియోజకవర్గాల్లోనూ రాహుల్ భారీ మెజారిటీతో మిగతా.. 2లో



## తెలంగాణలో ఐపీఎస్‌ల బదిలీ

**హైదరాబాద్,జూన్ 17 (నమస్తే ఉదయం):** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న 28 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం అన్ని శాఖల్లో పెద్ద ఎత్తున బదిలీలు ఉంటాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో రెండు రోజుల క్రితం ఐఏఎస్ ఆఫీసర్ల బదిలీలు అయ్యాయి.కాగా తాజాగా ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.రాబోయే రెండు మూడు రోజుల్లో రెవెన్యూ,పోలీస్ తో పాటు మరిన్ని శాఖలో బదిలీలు జరిగే అవకాశాలున్నాయి.జగిత్యాల మిగతా.. 2లో



## ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం

### త్వరలోనే జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తాం

### మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్,జూన్17(నమస్తే ఉదయం):** బీఆర్ఎస్ హయాంలో అస్తవ్యస్థమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 12 ఏళ్ల తర్వాత గ్రూప్ 1 పరీక్షను తామే నిర్వహించామని చెప్పారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని చెప్పారు. పింఛన్ల పెంపులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. ఏపీ సీఎం చంద్రబాబును ఆదర్శంగా మిగతా.. 2లో



## నల్లారికి రాజయోగం

### - గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన చంద్రబాబు..?

**హైదరాబాద్,జూన్ 17 (నమస్తే ఉదయం):** భారతీయ జనతా పార్టీ నాయకుడు,మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి రాజయోగం పట్టే అవకాశాలు ఉన్నాయి.మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోయిన ఆయనకు బీజేపీ అధిష్ఠానం కీలక పదవిని కట్టబెట్టొచ్చనే ప్రచారం పొలిటికల్ సర్కిల్స్‌లో జోరుగా సాగుతోంది.ఆయనను తెలంగాణ గవర్నర్‌గా నియమించవచ్చని తెలుస్తోంది.కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం కొనసాగారు నల్లారి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చిట్టచివరి ముఖ్యమంత్రి ఆయనే.2009లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హఠాన్మరణం అనంతరం చోటు చేసుకున్న రాజకీయ మిగతా.. 2లో

## ఈవీఎంలను హ్యాక్ చేయెుచ్చు

### ఫలితాలను తారుమారు చేయడానికి అవకాశం ఉంది

### బ్యాలెట్ ఓటింగ్ విధానమే చాలా ఉత్తమం

### కాంగ్రెస్ నేత శ్యామ్ పిట్రోడా ఆసక్తికర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,జూన్17(నమస్తే ఉదయం):** ఎన్నికల పోలింగ్ కోసం ఉపయోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు(ఈవీఎం) హ్యాకింగ్ కు గురవుతాయంటూ ప్రముఖ టెస్లా కంపెనీ సీఈఓ ఎలాన్ మస్క్ చేసిన ఆరోపణలు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇదే అంశంపై కాంగ్రెస్ నేత శ్యామ్ పిట్రోడా మిగతా.. 2లో



## జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్..

### నలుగురు మావోలు హతం, ఇద్దరు అరెస్ట్




**రాంచీ,జూన్17(నమస్తే ఉదయం):** జార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. పశ్చిమ సింగ్‌భూమ్ జిల్లాలో భద్రతా దళాలు-మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఒక మహిళ సహా నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. జార్ఖండ్ రాజధాని రాంచీకి 200 కిలోమీటర్ల దూరంలోని గువా పోలీస్ స్టేషన్ పరిధిలోని లిపుంగా ప్రాంతానికి సమీపంలో ఉదయం 5 గంటలకు ఎన్‌కౌంటర్ జరిగిందని పోలీసులు తెలిపారు. కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందగా, ఇద్దరిని అరెస్టు చేశామని జార్ఖండ్ పోలీసు అధికార ప్రతినిధి, ఐజీ (ఆపరేషన్స్) అమోల్ వి హోంకర్ పీటీఐకి తెలిపారు.సెర్చ్ ఆపరేషన్‌లో ఒక రైఫిల్, మూడు రైఫిల్స్, ఒక పిస్టల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు హోంకర్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హత్యకు గురైన మావోయిస్టులు చైబాసాలోని తాల్కోబాద్‌కు చెందిన జోనల్ కమాండర్ కండె హోన్‌హగాగా గుర్తించామని తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లోని జైగూర్ పోలీస్ స్టేషన్ ఏరియా, ఏరియా కమాండర్ సూర్య అలియాస్ ముండా దేవగం, మహిళా కేడర్ జుంగా పూర్తి అలియాస్ మార్లా ఉన్నట్లు తెలిపారు. మిగతా.. 2లో

## రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు పటిష్ఠ చర్యలు

### స్కూలు పిల్లల బాక్‌ఉల తనిఖీకి నిర్ణయం

### నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య

**హైదరాబాద్,జూన్17(నమస్తే ఉదయం):** ఇటీవల డ్రగ్స్ తీసుకున్న మహిళలో మార్పు కనిపించిందని తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య తెలిపారు. కొన్ని నెలల కిందట డ్రగ్స్ తీసుకున్న మహిళకు పరీక్షల్లో పాజిటివ్ వచ్చిందని, తాజాగా నిర్వహించిన టెస్టుల్లో ఆమెకు నెగిటివ్ వచ్చిందని ఆయన మిగతా.. 2లో



## నేడు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల

### 17వ విడత నిధులను విడుదల చేయనున్న ప్రధాని

**న్యూఢిల్లీ,జూన్17(నమస్తే ఉదయం):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం 2018లో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి వ్యవస్థను ప్రవేశపెట్టింది. వ్యవసాయం, సంబంధిత కార్యకలాపాలలో రైతులకు ఆర్థిక సహాయం అందించడం కేంద్ర ప్రభుత్వం లక్ష్యం. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.2,000 జమ చేస్తారు. మిగతా.. 2లో





విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేస్తున్న బెంగాలీ స్వర్ణకారుల ప్రతినిధులు

## బెంగాలీ స్వర్ణ శిల్పుల ఆధ్వర్యంలో
# చిన్నారులకు బుక్స్ పంపిణీ

**చార్మినార్, జూన్17 (నమస్తే ఉదయం):**
బెంగాలీ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ బెంగాలీ స్వర్ణ శిల్పి వివేకానంద కాళీ మందిరం ప్రధాన కార్యదర్శి బరున్ రాణా తెలిపారు.కమిటీ సభ్యు లతో కలిసి ఇటీవల శంషాబాద్‌లోని నర్కూడలోని దేవాలయంలోని నవజీవన అనాథ ఆశ్రమ చిన్నారులకు ఆహార పదార్థాలు, నోట్‌బుక్‌లు, పెన్నులు తదితరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు హేమంత్ దాస్, వైస్ ప్రెసిడెంట్ శంభునాథ్ రాయ్, జాయింట్ సెక్రటరీ సనత్ దాస్, కోశాధికారి సుబ్రతా దాస్ ఇతర సభ్యులు, ఆశ్రమ అధ్యక్షురాలు గీతా మిశ్రా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# త్యాగానికి ప్రతీక బక్రీద్

### నిర్దవెల్లిలో ఘనంగా బక్రీద్ పర్వదినం

**షాద్ నగర్,జూన్17 (నమస్తే ఉదయం):**
కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో సోమవారం ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నిర్దవెల్లి గ్రామ సమీపంలో ఉన్న ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు నిర్వహించి బక్రీద్ పర్వదినం విశిష్ట గురించి మత పెద్దలు వివరించారు.అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు అలింగణం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.స్థానిక నాయకులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ముస్లిం ఫ్రంట్ అధ్యక్షులు ఎండి.మక్బుల్,హఫీజ్ ఖాన్, ఖాలిక్, నసీరుద్దీన్,జాహెద్,ఇస్మాయిల్,జబ్బర్,అజిస్ ఖాన్,అమేర్, ఖాజా, ఫైజన్,పాషా,బద్రుద్దీన్,అజహర్,జాకీర్,శాబొద్దీన్,మజహర్,స్థానిక నాయకులు సింగల్ విండో డైరక్టర్ పల్లాటి కృష్ణయ్య,నాయకులు సురేందర్, భాస్కర్, జంగయ్య, మల్లయ్య, ముత్యాలు, చంద్రయ్య తదితరలు పాల్గొన్నారు.

## గద్వాల కోటలో గులాబీ గూడు
# ఖాళీ అవుతుందా?

(మొదటి పేజీ తరువాయి)
తప్పనిసరి వుంటుందని స్థానికులు వెలువరుస్తున్నారు. పార్టీ మారే విషయంలో స్వంత ఆలోచనలకు తావు ఇవ్వకుండా నియోజకవర్గం లోని గత ఎన్నికల్లో తన గెలుపు కోసం కృషి చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల అభిప్రాయాలను పరిగణంలోకి తీసుకొని నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. 2019అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన కృష్ణ మోహన్ రెడ్డి, అదే బిఆర్ఎస్ నుండి జెడ్పిటిసి గా గెలిచిన సరిత జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పి చైర్మన్ గా ఎన్నికైన మొదట్లో ఇద్దరు కలిసి ఏకాభిప్రాయంతో పార్టీ అధిష్టానాన్ని మెప్పించి, ఒప్పించి పార్టీ కోసం, జిల్లా అభివృద్ధి కోసం పాటుపడిన కొంత కాలం తర్వాత ఇద్దరి మధ్య విబేదాలు చోటు చేసుకున్నాయి. దాని కారణంగానే చైర్మెన్ సరిత పార్టీ మారే పరిస్థితి వచ్చిందని అప్పట్లో టాక్. పార్టీ మారిన సరిత తనదైనా శైలిలో కార్యక్రమాలను నిర్వహించి, ప్రజలకు అందుబాటులో వుంటూ నియోజకవర్గ ప్రజలను ఆకట్టుకొని కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే గా పోటీచేసి స్వల్ప మెజార్టీతో ఓటమి పాలయింది. అదే ఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి అతి కష్టం మీద బయటపడి బిఆర్ఎస్ పార్టీని నమ్ముకొని వున్నారు. గత ఎన్నికల్లో బలా బలంగా జరిగిన పోటీలో ప్రజల మన్నన ఇద్దరు పొందారు అనడానికి స్వల్ప మెజార్టీ తేడానే ఉదాహరనగా చెప్పుకోవచ్చు. భౌష్యత్తులో ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరితే ఇద్దరి మధ్య గతంలో జరిగినట్లుగా విబేదాలకు, ఇగో లకు వెలుతారా కలిసి కట్టుగా పార్టీ అవునూత్యానికి, నియోజకవర్గం అభివృధికి పాటుపడుతారా అన్న ఆలోచనలు ప్రజలలో రికేత్తుతున్నాయి. అదేవిదంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని సరిత సమక్షంలో ముందుగా కాంగ్రెస్ పార్టీలో చేరిన గద్వాల నియోజకవర్గ బీజేపీ, బిఆర్ ఎస్ ఇతర పార్టీల నాయకుల పరిస్థితి ఏంటి అని సరిత వర్గంలో మధనం మొదలైంది. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే కృషమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరితే గతంలో బిఆర్ఎస్ పార్టీలో వచ్చిన విభేదాలు ఇద్దరి మధ్య పునారావృత్తం కాకుండా వుంటే సక్యతగా ఇరువర్గాలు కలిసి అభివృద్ధి వైపు ముందుకు సాగుతారని నియోజకవర్గ ప్రముఖులు, ప్రజలు అభిప్రాయ పడుతున్నారు..

## తెలంగాణలో ఐపీఎస్‌ల బదిలీ

(మొదటి పేజీ తరువాయి)
ఎస్పీగా అశోక్ కుమార్ నియామకం,సూర్యాపేట ఎస్పీగా సన్‌ప్రీత్ సింగ్,గద్వాల ఎస్పీగా శ్రీనివాసరావు,మేడ్చల్ డీసీపీగా కోటిరెడ్డి, ఆదిలాబాద్ పీటీసీ ఎస్పీగా నితికాపంత్, సికింద్రాబాద్ రైల్వే ఎస్పీగా చందనా దీప్తి,సీఐడీ ఎస్పీగా విశ్వజిత్,సెంట్రల్ జోన్ డీసీపీగా షేక్ సలీమా,నార్త్ జోన్ డీసీపీగా రష్మీ పెరుమాళ్,ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సాయి చైతన్య,హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీగా రాహుల్ హగ్దే, కొమరంభీం ఆసీఫాబాద్ ఎస్పీగా డీ.వీ శ్రీనివాసరావు మహబూబ్‌నగర్ ఎస్పీగా జానకి ధరావత్,బాలానగర్ డీసీపీగా సురేష్,సైబర్ సెక్యూరిటీ ఎస్పీగా హర్షవర్ధన్,డిచ్‌పల్లి పోలీస్ కమాండెంట్‌గా రోహిణి ప్రియదర్శిని,వికారాబాద్ ఎస్పీగా నారాయణరెడ్డి,శంషాబాద్ డీసీపీగా రాజేష్ లు ఉన్నారు.

## నల్లారికి రాజయోగం

(మొదటి పేజీ తరువాయి)
పరిణామాల్లో కిరణ్ కుమార్ రెడ్డికి అదృష్టం వరించింది. ముఖ్యమంత్రి అయ్యారు.రాష్ట్ర విభజన తరువాత చాలాకాలం పాటు క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు.అనంతరం భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చు కున్నారు. ఢిల్లీలో పార్టీ పెద్దల సమక్షంలో కాషాయ కండు వాను కప్పుకొన్నారు.మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో రాజంపేట నుంచి పోటీ చేసి ఓడిపోయారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి చేతిలో 76 వేలకు పైగా ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు.ఈ నేపథ్యంలో ఆయనకు తెలంగాణ గవర్నర్‌గా నామినేట్ చెయ్యొచ్చనే ప్రచారం విస్తృతంగా సాగుతోంది.తెలంగాణ,అక్కడి రాజకీయాలపై పూర్తి అవగాహన ఉన్న కిరణ్ కుమార్ రెడ్డిని గవర్నర్‌గా నియమించడం.. పార్టీకి కలిసి వస్తుందని బీజేపీ అధిష్ఠానం భావిస్తున్నట్లు చెబుతున్నారు.ప్రస్తుతం తెలంగాణకు పూర్తిస్థాయి గవర్నర్ లేరు.ఇప్పుడున్న సీపీ రాధాకృష్ణన్..ఇన్‌ఛార్జ్ మాత్రమే. జారండ్‌కు ఆయన పూర్తిస్థాయి గవర్నర్‌గా ఉంటొన్నారు. గతంలో గవర్నర్‌గా పని చేసిన తమిళిసై సౌందర రాజన్ తన పదవికి రాజీనామా చేసి,బీజేపీ తరపున క్రియాశీలక రాజకీయాల్లో దిగారు.మొన్నటి ఎన్నికల్లో చెన్నై సౌత్ లోక్‌సభ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం

(మొదటి పేజీ తరువాయి)
గ్రేటర్ హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడుతోంది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.నగరంలోని జూబ్లీహిల్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఖైరతాబాద్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, ఒః నగర్, కొత్తపేట, దిల్ సుఖ్ నగర్, మలక్ పేట, సంతోష్ నగర్, ఐస్ సదన్, ఉప్పల్, కాప్రా, మేడ్చల్, మాదాపూర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, కొండాపూర్, మియాపూర్, బీహెచ్ఈఎల్, సికింద్రాబాద్, బేగంపేట, అమీర్‌పేటలో భారీ వర్షం పడుతోంది. ఫిలింనగర్‌లో భారీ వర్షం పడింది. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా జీహెచ్ఎంసీ అలర్ట్ అయింది.

అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దంటూ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ బల్దియా సూచించింది.. రాగల గంటపాటు నగరవ్యాప్తంగా భారీ వర్షం పడుతుందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. వర్షం పడుతుండటంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య నెలకొంది.ఈదురుగాలుల కారణంగా టోలిచౌకీ- గోల్కొండ ఎండీ లైన్స్‌లో 200 ఏళ్ల నాటి వృక్షం నేలకూలింది. ఈ ఘటనలో ఒక వ్యక్తికి గాయాలు కాగా.. నాలుగు ద్విచక్రవాహనాలు ధ్వంసమయ్యాయి.

## ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం

(మొదటి పేజీ తరువాయి)
తీసుకోవాలన్న మాజీ మంత్రి హరీశ్ వ్యాఖ్యలకు కౌంటర్ వేశారు. హరీశ్ రావు చంద్రబాబును ఉదాహరణగా తీసుకున్నారంటే ఆయన పరిస్థితి ఏంటో అర్థమవుతుందని విమర్శించారు. తాము తెలంగాణ ప్రజలు ఆలోచనలను అమలు చేస్తాం కానీ.. ఏపీ ఆలోచనలు కాదన్నారు. తాము చెప్పిన ప్రతి మాటకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఆశ వర్కర్ల గురించి మాట్లాడే హక్కు హరీష్ కు లేదన్నారు. వాళ్ల హయాంలో ఆశా వర్కర్స్ ను గుర్రాలతో తొక్కించారని విమర్శించారు. త్వరలోనే ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పారు. పెద్దపల్లిలో జరిగిన ఘటనపై విచారణ జరుగుతుందన్నారు శ్రీధర్ బాబు. ఘటన జరగడం దురదృష్టకరమని.. శాంతి భద్రత విషయంలో తమ ప్రభుత్వం సీరియస్ గా ఉందన్నారు. మెదక్‌లో జరిగిన మతఘర్షణల విషయంలో సీరియస్ గా ఉన్నాం.. ఘటన వెనక ఎవరి హస్తం ఉన్నా ఉక్కు పాదంతో అణిచివేస్తామని చెప్పారు.

# వయనాడ్‌ను వదులుకున్న రాహుల్

(మొదటి పేజీ తరువాయి)
గెలుపొందారు. అయితే, రెండు నియోజకవర్గాల్లో ఏదో ఒక నియోజకవర్గాన్ని వదులుకోవాల్సి రావడంతో కాంగ్రెస్ సోమవారంనాడు మరోసారి వ్యూహాత్మకంగా వ్యవహరించింది. వయనాడ్ సీటును రాహుల్ వదులుకోవడం ద్వారా అక్కడ జరిగే ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీని రంగంలోకి దించాలని, ప్రియాంకను తిరిగి గెలిపించడం ద్వారా రెండు సీట్లు తమకు చాలా కీలకమనే సంకేతాలు పంపాలని కాంగ్రెస్ నిర్ణయించుకుంది. రాయబరేలి సీటును రాహుల్ గాంధీ ఉంచుకోవాలని, వయనాడ్‌లో ప్రియాంక గాంధీని పోటీలోకి దింపాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకున్నట్టు సమావేశానంతరం మీడియాతో మాట్లాడుతూ కేసీ వేణుగోపాల్ తెలిపారు. పార్టీ నిర్ణయంతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారని చెప్పారు. కేరళ ప్రజలకు ప్రియాంక అంటే చాలా ఇష్టమని, భారీ మెజారిటీతో ఆమె గెలుస్తారని అన్నారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. ఈ సార్వత్రిక ఎన్నికల్లో రెండు చోట్లా పోటీ చేసి విజయం సాధించిన విషయం తెలిసిందే. వయనాడ్, రాయ్‌బరేలీ నుంచి ఆయన గెలుపొందారు. వీటిలో ఏ స్థానాన్ని వదులుకుంటారని సర్వత్రా ఆసక్తి నెలకొంది. తాజాగా దీనిపై రాహుల్ నిర్ణయం తీసుకున్నారు. వయనాడ్ ఎంపీ సీటును ఆయన వదులుకోనున్నారు. రాయ్‌బరేలీ ఎంపీగా ఆయన కొనసాగనున్నారు. ఈ మేరకు ఏఐసీసీ భేటీలో ఈ అంశంపై చర్చ జరిగింది. రాహుల్‌గాంధీ వయనాడ్‌ను వదులుకుంటారని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ప్రకటించారు. దీంతో వయనాడ్‌లో జరగనున్న ఉప ఎన్నికలో పోటీ చేసేందుకు ఆయన సోదరి, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీకి ఛాన్స్ దక్కింది. ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేయడం ఆమెకు ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. రాయ్‌బరేలీ కాంగ్రెస్ కంచుకోటగా పేరొందింది. అక్కడి ప్రజలు గాంధీ కుటుంబంపై ఎంతో అభిమానం చూపుతున్నారు. అందుకే ఆ స్థానాన్నే రాహుల్ ఎంచుకోవాలని పార్టీ నిర్ణయించింది. ఇది కాంగ్రెస్ పార్టీకి మేలు చేస్తుందని భావిస్తున్నాం. వయనాడ్ ప్రజలకు కూడా కాంగ్రెస్‌పై ఎనలేని అభిమానం చూపుతున్నారు. వారి కోసం ప్రియాంకను బరిలోకి దింపుతున్నాం‘ అని ఖర్గే వెల్లడించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ భావోద్వేగానికి గురయ్యారు. ‘నా పోరాటానికి వయనాడ్ ప్రజలు ఎంతో మద్దతిచ్చారు. ఆ స్థానాన్ని వదులుకోవడానికి ఎంతో మదనపడ్డా. అక్కడి ప్రజలతో నా బంధం కొనసాగుతూనే ఉంటుంది. పార్టీ సిద్దాంతాలకు కట్టుబడి ఉంటాం. ప్రియాంక వయనాడ్ ఉత్తమ ప్రతినిధి కాబోతుందని నమ్ముతున్నా అని రాహుల్ పేర్కొన్నారు. నేను మహిళనైనా వయనాడ్ నుంచి పోరాడగలను. రాహుల్ అక్కడ లేరనే భావనను వయనాడ్ ప్రజలకు కలగనివ్వను‘ అని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు.

# ఈవీఎంలను హ్యాక్ చేయొచ్చు

(మొదటి పేజీ తరువాయి)
తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. ఈవీఎం మిషన్లను హ్యాక్ చేయడానికి, ఫలితాలను తారుమారు చేయడానికి అవకాశం ఉందంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ‘ఎలక్ట్రానిక్స్, ఐటీ, సాఫ్ట్ వేర్, కాంప్లెక్స్ సిస్టం వంటి రంగాలపై అరవై ఏళ్లపాటు నేను పనిచేశాను. ఈ క్రమంలో ఈవీఎం యంత్రాల వ్యవస్థను కూడా క్షుణ్ణంగా అధ్యయనం చేశా. ఈవీఎంలను హ్యాక్ చేయడం సాధ్యం అవుతుంది. హ్యాక్ చేయడం వల్ల ఫలితాలు కూడా మారిపోతాయి. ఇటువంటి సమయంలో సంప్రదాయ పాత బ్యాలెట్ ఓటింగ్ విధానమే చాలా ఉత్తమమైనది. ఓట్ల ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగవు. అందువల్ల బ్యాలెట్ విధానాన్నే ఎన్నికల్లో అనుసరించాలి’ అంటూ ఆయన పేర్కొన్నారు. ‘ఈవీఎం మిషన్లతోపాటు, వీవీప్యాట్ స్లిప్స్ కోసం వీవీప్యాట్ యంత్రాలు కూడా అమర్చబడి ఉన్నాయి. అయితే, వీవీప్యాట్ యంత్రాల సాయంతో కూడా వాటిని హ్యాక్ చేయడానికి అవకాశం ఉందని స్పష్టంగా అర్థమైతుంది’ అని శ్యామ్ పిట్రోడా అన్నారు.

‘ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల సందర్భంగా వీవీప్యాట్, ఓటర్ల జాబితా, పోలైన ఓట్ల, లెక్కించిన ఓట్లు, మొత్తం ఓట్లు, విజతేలకు వచ్చిన ఓట్లు, ఓడిపోయినవారి ఓట్లు వంటివాటిపై పెద్ద ఎత్తున గందరగోళం ఏర్పడింది. వీటిన్నిటినీ కేంద్ర ఎన్నికల సంఘం పరిగణలోకి తీసుకుని చర్యలు తీసుకోవాలి’ అని ఆయన సూచించారు. ఇదిలా ఉంటే.. ఈవీఎంలపై ఎలాన్ మస్క్ చేసిన ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. ఈవీఎంలను హ్యాక్ చేయడానికి ఏ మాత్రం వీలు లేదని తెలిపింది. భారత్ లో ఉపయోగించే ఈవీఎంలకు బ్లూటూత్, వైఫై, ఇంటర్ నెట్ వంటి వైర్ లెస్, వైర్ కనెక్షన్లు ఉండవని స్పష్టం చేసింది. అందువల్ల ఈవీఎంలను హ్యాక్ చేసేందుకు అవకాశమే లేదంటూ పేర్కొన్నది. ఈ క్రమంలో కాంగ్రెస్ నేత శ్యామ్ పిట్రోడా తాజాగా ఈ వ్యాఖ్యలు చేశారు.

ఈవీఎంలను హ్యాక్ చేసేందుకు అవకాశం ఉందంటూ వస్తున్న అనుమానాలకు మరింత బలం చేకూర్చినట్లయ్యింది.

## జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్..

(మొదటి పేజీ తరువాయి)
సింగ్రాయ్ పై రూ. 10 లక్షలు, కాండేపై రూ. 5 లక్షలు, సూర్య పై రూ. 2 లక్షలు రివార్డు ఉంని పేర్కొన్నారు. సింగ్రాయ్, కాండే ఐఈడీ నిపుణులు. వారు ఐఇడిలు అమర్చడం, పర్యవేక్షించడం చేస్తారని ఐజి చెప్పారు. అరెస్టయిన మావోయిస్టులలో ఏరియా కమాండర్ టైగర్ అలియాస్ పాండు హన్స్దా, బత్రీ దేవగమ్ ఉన్నారు. మావోయిస్టులు సంచారిస్తున్నారనే సమాచారంతో.. చైబాసా పోలీసులు, కోబ్రా 209, జార్ఖండ్ జాగ్వార్ మరియు సిఆర్‌పిఎఫ్‌లతో కూడిన భద్రతా బలగాలు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఉదయం 5 గంటలకు బృందం ఆ ప్రాంతానికి చేరుకుని మావోయిస్టుల బృందంపై దాడి చేశారు. సుమారు గంటపాటు కాల్పులు జరిగాయి. కాల్పులు ముగిసిన అనంతరం.. భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడ అధునాతన ఆయుధాలతో సహా, మందుగుండు సామగ్రితో పాటు నాలుగు మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. తప్పించుకునేందుకు ప్రయత్నించిన ఇద్దరు మావోయిస్టులను భద్రతా బలగాలు అదుపులోకి తీసుకున్నారు.

## నేడు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల

(మొదటి పేజీ తరువాయి)
ఈ కార్యక్రమం ద్వారా దాదాపు 9.3 కోట్ల మంది రైతులు లబ్ధి పొందారు. ఇక తాజాగా మూడోసారి ఏర్పాటైన నరేంద్ర మోదీ కొత్త ప్రభుత్వం ఇటీవల 17వ విడత సహాయాన్ని ప్రకటించింది. కొత్త ప్రభుత్వం తొలి సంతకంగా దాదాపు 20,000 కోట్ల రూపాయల మొత్తాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. అయితే, ఈ నిధులు రైతుల ఖాతాలో జమ అయ్యాయో లేదో వారి ఆన్‌లైన్ లో తనిఖీ చేయవచ్చు. పిఎం కిసాన్ పథకం 17వ విడత విడుదలైన తర్వాత., కృషి సఖిలుగా నియమించబడిన 30,000 కంటే ఎక్కువ స్వయం సహాయక బృందాలకు ప్రధాని మోడీ సర్టిఫికేట్‌లను మంజూరు చేస్తారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంతో సమన్వయంతో కేంద్ర వ్యవసాయం మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన యొక్క 17వ విడతను 18 జూన్ 2024న ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేయనున్నారు. ఈ చర్య దేశవ్యాప్తంగా 9.3 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరుస్తుందని అంచనా. ఇందుకోసం మొత్తం రూ.20,000 కోట్లు ఖర్చు కానుంది. ఈ విషయాన్ని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రకటించారు.

## రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు పటిష్ఠ చర్యలు

(మొదటి పేజీ తరువాయి)
వెల్లడించారు. రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు పటిష్ఠ చర్యలు చేపడుతున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. ముఖ్యంగా స్కూల్స్, కాలేజీల్లో మత్తుపదార్థాల నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభం అయిన నేపథ్యంలో యాజమాన్యాలకు టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య పలు సూచనలు చేశారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా డ్రగ్స్ నిర్మూలనకు యాజమాన్యాలు సహకరించాలని సందీప్ శాండిల్య కోరారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల స్కూల్ బ్యాగులను 100శాతం తనిఖీ చేయాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు. బ్యాగుల్లో ఈ-సిగరెట్స్, గంజాయి, లిక్కర్ బాటిళ్లు ఉంటున్నాయని, అందుకే తప్పనిసరిగా రోజూ వారి బ్యాగులు తనిఖీ చేయాలన్నారు. విద్యాసంస్థల్లో కొంతమంది సీనియర్లు జూనియర్లను డ్రగ్స్ కోసం ఉపయోగించుకుంటున్నారని, దీనిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. యాంటి డ్రగ్ కమిటీలు పోలీసులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. పాఠశాల యాజమాన్యాలు ఒక రిటైర్డ్ పోలీస్‌ను రిక్రూట్ చేసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర యువత భవిష్యత్తు దృష్ట్యా డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.



## డిప్యూటి స్పీకర్ పదవిపై
# కన్నేసిన కాంగ్రెస్

### విపక్షాలకు ఇవ్వాల్సిందే అన్న డిమాండ్

**న్యూఢిల్లీ,జూన్17(నమస్తే ఉదయం):**
18వ లోక్‌సభ తొలి సమావేశాలు జూన్ 24 నుంచి ప్రారంభం కానున్న వేళ స్పీకర్ ఎన్నిక ఆసక్తి కానుంది. తొలిరోజు సభ్యుల ప్రమాణస్వీకారం, స్పీకర్ ఎన్నిక ఉంటుంది. అయితే, తాజా ఎన్నికలో 233 స్థానాల్లో గెలుపొందిన విపక్ష 'ఇండియా' కూటమి.. డిప్యూటీ స్పీకర్ పదవి కావాలని డిమాండు చేస్తోంది. అదేవిధంగా స్పీకర్ పదవిని తీసుకోవాలంటూ.. సంకీర్ణ ప్రభుత్వంలోని భాజపా మిత్రపక్షాలకు సూచిస్తోంది. ఇందుకు మద్దతు కూడా ఇస్తామని ప్రకటిస్తోంది. ఈ క్రమంలో ప్రతిపక్ష నేతను ఉప సభాపతిగా అంగీకరించకుంటే స్పీకర్ పదవికి ఎన్నిక నిర్వహించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని ఓ కాంగ్రెస్ సీనియర్ నేత పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో లోక్‌సభలో బలం పెంచుకున్న విపక్ష పార్టీలు.. స్పీకర్ ఎన్నికపై కన్నేశాయి. తమకు డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వకుంటే.. స్పీకర్ ఎన్నిక నిర్వహించాలనే డిమాండును తెరమీదకు తెస్తున్నాయి. దీంతో దశాబ్దాలుగా ఏకాభిప్రాయంతోనే జరుగుతున్న లోక్‌సభ స్పీకర్ ఎన్నిక సంప్రదాయానికి తెర పడుతుందా? అనే చర్చ మొదలైంది. ఒకవేళ అదే జరిగితే.. స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారిగా స్పీకర్ ఎన్నికకు శ్రీకారం చుట్టినట్లవుతుంది. స్వాతంత్ర్యానికి ముందు పార్లమెంటును సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీగా పేర్కొనేవారు. ఈ క్రమంలో 1925-1945 మధ్య కాలంలో ఆరుసార్లు స్పీకర్ల ఎన్నిక జరిగింది. విఠల్‌భాయ్ జే పటేల్ (రెండుసార్లు), మహమ్మద్ యాకూబ్, ఇబ్రహీం రహ్మతొల్లా, శణ్ముఖం శెట్టి, సర్ అబ్దుల్ రహీమ్, జీవీ మావలంకర్ ఈ జాబితాలో ఉన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ పరిషత్, తాత్కాలిక పార్లమెంటు స్పీకర్‌గా జీవీ మావలంకర్ కొనసాగారు. 1952లో తొలి సార్వత్రిక ఎన్నికల తర్వాత లోక్‌సభ, రాజ్యసభలు ఏర్పాటయ్యాయి. 1956లో మావలంకర్ మరణంతో డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న అయ్యంగార్.. స్పీకర్ అయ్యారు. ఆ తర్వాత 1957లో రెండో సాధారణ ఎన్నికల తర్వాత కూడా స్పీకర్‌గా నియమితులయ్యారు. అలా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లోక్‌సభ స్పీకర్ ఎన్నిక ఏకాభిప్రాయంతోనే జరుగుతోంది. ఎంఏ అయ్యంగార్, జీఎస్ ధిల్లాన్, బలరాం జాఖడ్, జీఎంసీ బాలయోగి మాత్రమే రెండుసార్లు స్పీకర్‌గా ఎన్నికయ్యారు.



ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డికి ఆహ్వాన పత్రం అందజేస్తున్న సంఘం నాయకులు

## రైతు అభివృద్ధి చెందితేనే

# దేశాభివృద్ధి

**ఏరువాక పౌర్ణమి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి: ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి**

**ముంగారు సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ప్రత్యేక ఆహ్వానం పత్రిక అందజేత**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 17(నమస్తే ఉదయం):** ఏరువాక పౌర్ణమి పండుగ రైతులకు ఎంతో ప్రాముఖ్యత ఉందని రైతులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం రాయచూరు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా నిర్వహించు ముంగారు సాంస్కృతిక కార్యక్రమాలకు (బండలాగుడు, సాంస్కృతిక కార్యక్రమాలకు) ముఖ్య అతిథిగా హాజరుకావల్సిందిగా గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి మున్నూరు కాపు సంఘం నాయకులు ప్రత్యేక ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులు ఆనందంగా, సంతోషంగా ఉంటేనే దేశం బాగుంటుందన్నారు. ఆదునిక కాలంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా ప్రతి సంవత్సరం రైతు సంబురాలు చేసుకోవడం అభినందనీయమన్నారు. రైతులు చల్లగా ఉంటేనే రాష్ట్రం అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందని, తెలంగాణ తొలి సిఎం కేసిఆర్ రైతు సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించారని, మిగతా రాష్ట్రాలు కూడా రైతు సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ రెడ్డి, టి.మల్లేష్, గుడిసె ప్రతాప్‌రెడ్డి, సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వం గొప్పలు చెప్పడం కాదు

# నాణ్యమైన విద్యను అందించాలి

**వెంటనే విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేయాలి**

**ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్తీక్**

**కూకట్‌పల్లి, జూన్ 17 (నమస్తే ఉదయం):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడిచినా విద్యాశాఖ మంత్రిని నియమించక పోవడాన్ని ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్తీక్ తప్పుపట్టారు. విద్యా సంవత్సరం ప్రారంభమై తరగతులు నడుస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలలో కళాశాలల యాజమాన్యలు ఫీజుల పేరిట లక్షల్లో వసూళ్లు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. విద్యకు పెద్దపీట వేస్తున్నాం అంటూ కాంగ్రెస్ నాయకులు గొప్ప ప్రగల్భాలు పలుకుతున్నారే తప్ప విద్యాశాఖకు ఒక మంత్రిని నియమించుకోవాలని సోయి ప్రభుత్వానికి లేదని వారు ఎద్దేవా చేశారు. కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో కుమ్మక్కైన విద్యాధికారులపై ప్రభుత్వం చర్యలూ తీసుకోవాలని పేర్కొన్నారు..



సమావేశంలో మాట్లాడుతున్న ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్తీక్

## రవికుమార్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కుమార్ యాదవ్

**కూకట్‌పల్లి, జూన్ 17 (నమస్తే ఉదయం):** చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో భారీ విజయం సాధించిన బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ రావడానికి కృషిచేసిన



శేరిలింగంపల్లి బిజెపి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్‌ని సన్మానిస్తున్న నాయకులు

శేరిలింగంపల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ మ్మెల్యే రవి కుమార్ యాదవ్‌ని వారి కార్యాలయంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి అమర్నాథ్ యాదవ్ తో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి గెలుపు కొరకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అన్నారు. ఇదే ఉత్సాహంతో పనిచేస్తూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు. అలాగే రానున్న జిహెచ్‌ఎంసి ఎన్నికలలో కూడా ఇంతే రెట్టింపు ఉత్సాహంతో పని చేసి విజయం సాధిస్తామని అన్నారు..

## ధరల సూచిని వెంటనే విడుదల చేసి

# కార్మికుల వేతనాలు పెంచాలి

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 17(నమస్తే ఉదయం):** కేంద్ర కార్మిక శాఖ నెల నెల విడుదల చేయవలసిన ధరల సూచినీ వెంటనే విడుదల చేసి కార్మికుల వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ.వెంకటస్వామి ,వివి నరసింహ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయు కార్యాలయంలో ఆఫీస్ బేరర్ సమావేశానికి నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాల బిజెపి పాలనలో పెట్రోల్ డీజిల్ వంటి నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయని కానీ కార్మికుల ఆదాయం మాత్రం పెరగడం లేదని అన్నారు. పెరిగిన ద్రవ్యోల్బణానికి అనుగుణంగా శ్రమ జీవులు ఆహార ఖర్చులను తట్టుకోవడానికి ధరల సూచినీ విడుదల చేయడం దానిని బట్టి సంస్థల యాజమాన్యాలు కరువు భత్యం పెంచడం దశాబ్దాలుగా అమలులో ఉన్న చట్ట బద్ధ ప్రక్రియ అని దీని ద్వారా ఉద్యోగులు కార్మికులు వారి కుటుంబ సభ్యులు అవసరమైన పోషకాహారాన్ని తీసుకోవాలనేది ఈ ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశం అని అన్నారు. కానీ ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వం ధరల సూచి విడుదల చేయడం లేదని విమర్శించారు. ధరల సూచినీ విడుదల చెసి ఉంటే సూచిలో పేర్కొన్న వ్యత్యాసాన్ని బట్టి సంస్థల యాజమాన్యాలు వేతనాలు పెంపు ప్రక్రియ ఉంటుందని, కార్మికులను శ్రమ దోపిడి చేయడానికే ధరల సూచి విడుదల చేయడం లేదని విమర్శించారు ధరల సూచినీ తెలపకపోవడం ద్వారా పెట్టుబడి దారులకు లాభాలు కార్మికులకు కష్టాలను కల్పించడం కేంద్ర ప్రభుత్వ వైఖరిని తెలియజేస్తూన్నదని విమర్శించారు. జిల్లా కేంద్రంలో ని వివిధ రకాల బట్టల షాపు్ల, పెట్రోల్ బంకులు, పరిశ్రమలలో 8 గంటల పనిదినాలు అమలు జరపకుండ 12 గంటల పని దినాలు అమలు చేసి కనీస వేతనాలు ఇవ్వకుండా కార్మికులను శ్రమ దోపిడి చేస్తున్నారని ధ్వజమెత్తారు. జిల్లా కార్మిక శాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా పర్యటనలు జరిపి 8 గంటల పని దినాలు అమలు కోసం యాజమాన్యాలపై ఒత్తిడి తేవాలని, సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా ఏర్పడి 8 సంవత్సరాలు గడిచిన డిస్పెన్సరి హాస్పిటల్ ఏర్పాటుకు ఏటువంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా కార్మిక వర్గానికి ఇచ్చిన హామీల అమలు కోసం సీఐటీయూ నిరంతరం అండగా ఉండి పోరాడుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఆఫీస్ బేరర్స్ ఉప్పేర్ నరసింహ, ఏమేలమ్మ, వెంకటేశ్వర్లు, గట్టన్న, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు వెంకటస్వామి

## సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్‌కు భవానికాలనీ వాసులు వినతి..

**రాజేంద్రనగర్,జూన్17(నమస్తే ఉదయం):** భవానికాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిం చాలంటూ కాలనీవాసులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు.మైలార్ దేవులపల్లి లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యేని భవానికాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా భవాని కాలనీలో రోడ్లు,చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కన్వెన్షన్‌హాల్ నిర్మాణాన్ని పూర్తిచేయాలని కాలనీవాసులు ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లారు. ఏండ్ల కిందట వేసిన రోడ్లు పాడైపోయినాయని, కొత్త రోడ్లు వేయాలని సంవత్సరాల నుంచి సర్కిల్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యేతో మొరపెట్టుకున్నారు.తమ కాలనీపై దృష్టి సారించి వెంటనే తగిన నిధులను మంజూరు చేయించి రోడ్ల నిర్మాణ పనులను చేపట్టి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

స్పందించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...

భవాని కాలనీ సమస్యలపై ఇప్పటికే ఎన్నోసార్లు సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగిందని తెలిపారు. భవానికాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వెంటనే అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కాలనీకి కావాల్సిన రోడ్లు,అవసరమైన ప్రాంతంలో డ్రైనేజీ,కన్వెన్షన్‌హాల్ నిర్మాణానికి ప్రత్యేక నిధులు తీసుకొస్తానని కాలనీ ప్రజలకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో భవాని కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు తమ కాలనీ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేస్తున్న భవానీ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు



పార్టీ నియామక పత్రం అందజేస్తున్న శేరి సతీష్ రెడ్డి

## కాంగ్రెస్ పార్టీ కష్టపడి పనిచేసిన వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది...

**- కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**

**కూకట్‌పల్లి, జూన్ 17 (నమస్తే ఉదయం):** కాంగ్రెస్ పార్టీ యువతకు, బడుగు బలహీన వర్గాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు.

కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ లో యువతను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి పార్టీ కోసం కష్ట పడుతున యువకులకు మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సహకారంతో కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు కండి శ్రావణ్ తో చర్చించి నియోజకవర్గం స్థాయి డివిజన్ నూతన కమిటీలు వేశారు. ఈ మేరకు నియోజకవర్గం యువజన ప్రధాన కార్యదర్శులుగా జేరిపటి రాజు, ఎండీ రావుఫ్, యువజన కార్యదర్శిగా వినయ్ గౌడ్, యువజన సహాయ కార్యదర్శి గా హరి, ఫతేనగర్ డివిజన్ యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేశ్ లను నూతనంగా నియమించారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడుతున్న వారికి కాంగ్రెస్ పార్టీ లో యువతకు అవకాశాలు కల్పిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న యువతకు కాంగ్రెస్ పార్టీ ఆదరిస్తుందని తెలిపారు. అందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ యువతకు అండగా ఉంటుదని వారు గుర్తు చేశారు. అదేవిధంగా నియోజకవర్గంలో మరి కొందరిని గుర్తించి రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ, మైఖేల్, ఫణీంద్ర, మహిళా నాయకురాలు రజిత, జోజమ్మ, కుమ్మ బాబు, లోగి రాజు, బాలానగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన కుమార్, సోనూ, రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## నేటికి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయని

# అసమర్థత ప్రభుత్వం...

**బాలికను అత్యాచారం,హాత్య చేసిన నిందితుడికి కఠిన శిక్ష విధించాలి.**

**భాధిత కుటుంబంకు రూ.కోటి ఎక్స్‌షియా చెల్లించాలి.**

**కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.**

**బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు**

**గద్వాల, జూన్ 17(నమస్తే ఉదయం):** గద్వాల (ధరూర్) కాట్నపల్లి ఘటనపై నేటికీ ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయలేని అసమర్థత ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు ఆరోపించారు. పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని రైస్ మిల్లు సమీపంలో ఆరేళ్ల బాలికపై అత్యాచారం అనంతరం హత్య చేసిన నిందితుడికి కఠిన శిక్ష విధించాలన్నారు. సోమవారం ఆయన ధరూర్ మండల పరిధిలోని చింత రేవుల చౌరస్తాలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి మాట్లాడారు. కాట్నాపల్లి ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఘటన జరిగి నాలుగు రోజులైనా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. ఘటనపై బాలల హక్కుల కమిషన్ సుమోటో కేసును నమోదు చేసినప్పుడే..రాష్ట్రంలో పాలన ఏవిధంగా ఉందో ప్రజలకు అర్థమైందన్నారు. ఘటనపై నేటికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎందుకు మౌనం వహిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి మౌనం విడాలన్నారు.

నిర్భయ లాంటి చట్టాలను ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఘటనకు పాల్పడిన నిందితుడికి కఠిన శిక్షణ విధించాలన్నారు. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వము రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. అదేవిధంగా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందజేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం చేయని పక్షంలో బాధ్యత కుటుంబం తరఫున పోరాటాలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మణికుమార్, జిల్లా కార్యదర్శి వెంకటేష్ నాయక్, గద్వాల నియోజకవర్గ ఉపాధ్యక్షులు సవరన్న,మల్దకల్ మండల అధ్యక్షులు గోవిందు, ఉపాధ్యక్షులు రాజు పాల్గొన్నారు.

## రామకృష్ణాపురంలో భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ జరుపుకున్న ముస్లిం సోదరులు

ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి

**కొత్తకోట, జూన్ 17(నమస్తే ఉదయం):** కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామంలో ముస్లిం సోదరులు శ్రద్ధలతో బక్రీద్ పండుగను జరుపుకున్నారు. సోమవారం గ్రామ చివరలో గల ఈద్గా వద్ద ముస్లిం సోదరులు సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

బక్రీద్ పండుగ శుభ సందర్భంగా ముస్లిం సోదరులకు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మూలమల్ల యుగేందర్ రెడ్డి ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.



ముస్లిం సోదరులతో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు మూలమల్ల యుగంధర్ రెడ్డి

నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక





గాయపడిన బిజెపి కార్యకర్తను పరామర్శించిన ఆ పార్టీ నాయకులు


# గోవధను వెంటనే ఆపాలి..

### గోవులను భక్షించే వాళ్ళను శిక్షించాలి

### గోవులను రక్షించుకోవడం మనందరి బాధ్యత....

### బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

**కూకట్‌పల్లి, జూన్ 17 (నమస్తే ఉదయం):** మెదక్ లో గోవులను గోవదశాలకు అక్రమంగా రవాణా చేస్తున్న తరుణంలో అడ్డగించిన హిందువుల పై విచక్షణారహితంగా చేసిన దాడిలో తీవ్ర గాయాలపాలై మియాపూర్ పద్మావతి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బీజేవైఎం మెదక్ జిల్లా నాయకులు అరుణ్ ను, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్, శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ తో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ గోవులను భక్షించే వాళ్లనుశిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయం ఉన్న భారతదేశంలో గోవులను పూజించి రక్షించుకోవాలి గానీ గోవులను వధించి భుజించడం నేరమని అన్నారు. ఎన్నికల ముందు గోవులను రక్షిస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి గోవులను గోవదశాలలకు తరలించే వారి పైన ఎందుకు చర్యలు తీసుకోవట్లేదో రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముమ్మాటికి ఎంఐఎం పార్టీకి బయపడి ఎంఐఎం కనుసన్నల్లోన్టే నడుస్తుంది అన్నారు. వెంటనే హిందువులపై దాడి చేసిన దాడి చేసిన వారిని శిక్షించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.



ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన జగదీశ్వర్ గౌడ్

# ముస్లింల అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారు

### ప్రజలందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన జగదీశ్వర్ గౌడ్

**కూకట్‌పల్లి, జూన్ 17 (నమస్తే ఉదయం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.

పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ ఈద్గా నందు నిర్వహించిన ప్రార్ధనలో పాల్గొని ప్రజలకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ స్వరాష్ట్రంలో పేద ముస్లింలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, అన్ని కులాలు, మతాలను సమానభావంతో చూస్తున్న సెక్యులర్ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు ఏకే బాలరాజ, కృష్ణ ముదిరాజ్, వీరందేర్ గౌడ్, మహిపాల్ యాదవ్, మన్నెపల్లి సాంబశివరావు, కట్ల శేఖర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్య రాజన్, పోచయ్య, నితిన్, లక్ష్మణ్, మునఫ్ ఖాన్, హమీద్, రహీం, హనీఫ్, ఖాజా, ముషారఫ్ తదితరులు పాల్గొన్నారు.





ముస్లింలను ఆ లింగం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న గద్వాల మున్సిపల్ చైర్మన్ కేశవ్, బక్రీద్ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేస్తున్న ముస్లిం సోదరులు



కళాకారులను సన్మానిస్తున్న జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

# కళాకారులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికంగా ఆదుకోవాలి..

### - కూకట్‌పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్...

**కూకట్‌పల్లి, జూన్ 17 (నమస్తే ఉదయం):** తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ సౌజన్యంతో కూకట్ పల్లి రామాలయం వద్ద భారత్ వికాస్ పరిషత్ ట్రస్ట్ వేదిక నందు ఆదివారం శ్రీకృష్ణరాయబారం పద్య నాటకం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తోట సత్యనారాయణ, శ్యామ్, పట్టేల మురళీధర్, కోడిదల శివకుమార్ నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ను ఆహ్వానించి వారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ పద్య నాటకాలు, నాటికలు, పురాతన కళలను వీక్షిస్తున్న సమయంలో తన చిన్ననాటి రోజులు గుర్తుకొచ్చాయని, ఇటువంటి నాటకాలు, నాటికలంటే చాలా ఇష్టమని, ఎల్లప్పుడూ కళాకారులను ప్రోత్సహిస్తానని అన్నారు. అదేవిధంగా కళాకారులను ప్రజలందరు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆర్థికంగా ఆదుకుని ప్రోత్సహించాలన్నారు. అనంతరం కళాకారులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, కలిగినిడి ప్రసాద్, వాసుదేవరావు, అడబాల షణ్ముఖ, మోహన్ , రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల పట్టణంలో

# భక్తి శ్రద్ధలతో బక్రీద్

### ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 17(నమస్తే ఉదయం):** త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ (ఈద్ ఉల్ అజ్) పండుగను సోమవారం ముస్లీం సోదరులు భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా గద్వాల జిల్లాలో ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక పార్ధనలు చేశారు. బక్రీద్ గురించి మత పెద్దలు వివరించారు. అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ... భక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని గద్వాల పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనలలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. త్యాగనిరతికి ప్రతీక బక్రీద్ అని, ప్రతీ పండగలోను గొప్ప ధార్మిక సందేశం, విశిష్టత నిబిడీకృతమై ఉంటుందన్నారు. బక్రీద్ సందర్భంగా పేదలకు త్యాగగుణాన్ని ప్రబోధించే బక్రీద్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమైక్యత, సమానత్వాన్ని సాధిద్దాం అని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముస్లిం



బక్రీద్ పండుగ ఉత్సవాలలో ముస్లిం సోదరులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

# ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మాదారం నరసింహ గౌడ్

**షాద్ నగర్,జూన్ 17 (నమస్తే ఉదయం):** మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్.నవీన్ కుమార్ రెడ్డిని కొత్తూరు మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్ సన్మానించారు.ఆయనతోపాటు పీర్లగూడెం గోపాల్ గౌడ్,తదితరులు ఉన్నారు. శాలువాతో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భవిష్యత్తులో రాజకీయంగా మరి ఎంతో అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు.ఈ ప్రాంత అభివృద్ధికి తమ వంతు సహకారం అందించి ప్రజలకు సాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఅరెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కానాయపల్లి శ్రీకోటిలింగేశ్వరదత్త ఆలయ వార్షికోత్సవం ఘనంగా జరుపుకోవాలి

### - డాక్టర్ జి.చిన్నారెడ్డి

### వార్షికోత్సవానికి ఆహ్వానిచ్చిన ఆలయ కమిటీ ప్రతినిధులు

**కొత్తకోట, జూన్17(నమస్తే ఉదయం):** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి సుప్రసిద్ధమైన శ్రీకోటిలింగేశ్వరదత్త ఆలయ పదిహేడవ వార్షిక బ్రహ్మోత్సవాలకు తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డిని ఆలయ కమిటీ ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ జిన్నా రెడ్డి మాట్లాడుతూ... శ్రీకోటిలింగేశ్వరదత్త ఆలయ పదిహేడవ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు.

కార్యక్రమంలో ఆలయప్రధానకార్యదర్శి రుమాళ్ళశేఖర్ ఆలయ నిర్వాహకులు రుమాళ్ళజగధీశ్వర్,ఆలయ అర్చకులు అనిల్ స్వామి పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సి.పెంటయ్యలు పాల్గొన్నారు.



ఆలయ వార్షికోత్సవానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి ని ఆహ్వానిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

**Printed and Published M. DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, HNO:6-2-4/1,Shivaram pally ,Rajendranager, Ranga Reddy Dist, Telangana State -500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally, NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.VANITHA REDDY. “RNI. Title- Code: TEL TEL 12232**. Cell: 89779 39135.